# ప్రజా సమస్యలపై స్పందిస్తున్న కేటీఆర్‌పై కేసులు కక్ష సాధింపే

## -మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య

**స్టేషన్ ఘన్పూర్/ జనవరి 23 ( జర్నలిస్ట్ వార్త) :** ప్రజా సమస్యలపై స్పందిస్తున్న కేటీఆర్‌పై కేసులు కక్ష సాధింపే అని తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య అన్నారు. స్టేషన్ఘన్పూర్ డివిజన్ కేంద్రం లో ఏర్పాటుచేసిన విలేకరులసమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడు తూ కేటీఆర్‌పై కేసులు కక్షసాధింపే అని, ఆధారా లు లేకుండా ఏసీబీ, ఈడీ, సిట్ కేసులు రేవంత్ రెడ్డి వెకిలి చేష్టలు ఆపాలని, ఇచ్చిన హామీలను మరిచి డైవర్షన్ పాలిటిక్స్, ఫోన్ ట్యాపింగ్‌పై ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు.

తెలంగాణను చంద్రబాబు కాళ్ల ముందు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, హామీలు నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.గత నాలుగు నుంచి ఐదు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ప్రజలనుతప్పుదోవ పట్టించే వెకి లి చేష్టలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తుగ్లక్ పాల నను తలపించే విధంగా వివిధ కోణా ల్లో హామీలు ఇస్తూ, ఇచ్చిన హామీలను అమలు చేయలేక డ్రామాలడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసు కున్నప్పటికీ ఇంకా మిగి లిన రెండున్నర సంవత్స రాల్లో ప్రజలకు ఇచ్చిన మాటలను నెరవేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. ఏఐసీ సీ అధ్యక్షులు ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వంటి నాయకులు తెలం గాణ ప్రజలను నమ్మించి ఓట్లు దండు కున్నారని, ఇప్పుడు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన ఆరోపించారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ, ప్రశ్నించే గొంతుకులను బెదిరిస్తున్నారు. ప్రత్యేకంగా బీఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై ఆధా రాలు లేకుండా ఏసీబీ, ఈడీ, సిట్ కేసులు పెట్టి రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఇలాంటి చర్యలతో కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస ఆనందం పొందుతోందని మండిపడ్డారు. సిట్ కేసులు కేవలం ఆరోపణలకే పరిమి తమని స్పష్టం చేశారు.



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న డీజీపీ గత ప్రభుత్వ హయాంలో జరిగిన ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్ర పోషించారని ఆరోపిస్తూ, అలాంటి వ్యక్తికి ఇప్పటి వరకు ఎందుకు నోటీసులు ఇవ్వలేదని ప్రశ్నించా రు. దేశద్రోహానికి సమానమైన ట్యాపింగ్ వ్యవహా రాల్లో పాల్పడినవారికి శిక్ష పడాల్సిందే నన్నారు.రేవంత్ రెడ్డి అతి ఉద్రేకంతో మాట్లాడుతూ తన నిజ స్వరూపాన్ని బయ టపెడుతున్నారని, తెలం గాణను చంద్రబాబు కాళ్ల ముందు ఉంచే ప్రయ త్నంచేస్తున్నారని రాజయ్యవిమర్శించారు.ఆంధ్రా కు అవసరమై నన్ని నీళ్లు ఇస్తానని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఓటుకు నోటు కేసు లో తనను అరెస్ట్ చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ తరువా త సోషల్ మీడియాను ఉపయోగించి రాజకీయం గా ఎదిగి, ఇప్పుడు ఇతరులపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు. వ్యక్తిగత విషయాలపై జీవోలు తీసుకురావడం ప్రజాస్వా మ్యానికి విరుద్ధమన్నారు. రెసి డెన్సీ పాఠశాలల్లో 106మంది విద్యార్థులు మరణించడం ప్రభుత్వ వైఫ ల్యానికి నిదర్శనమని, తిండి, మౌలిక సదుపాయాల లేమితో విద్యా ర్థులు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల మరణాలు, రైతులకు యూరియా అంద కపోవడంవంటి సమస్యలపై ప్రభుత్వం స్పందించ కపోవడం బాధాకరమన్నారు. పింఛన్లు, నిరుద్యో గ భృతి, తులా బంగారం, భీమా వంటి ఎన్నికల హామీల ను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరా టం ఆగదని స్పష్టం చేశారు. దోషులను శిక్షించే వరకు, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు తమపోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని ప్రజాపాలనపైదృష్టి పెట్టాలని, కేసులు, సిట్ విచారణలతో కాలయాప న చేయకుండా ప్రజలకు న్యాయం చేయాలని రాజయ్య డిమాండ్ చేశారు.మున్సిపల్ కేంద్రంలో నేడు నిర్వహించే బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాల ని కోరారు. శివునిపల్లిలోని పద్మావతి కన్వెన్ష న్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహి స్తున్నారని, ఈసమావేశానికి ముఖ్య అతిథులు గా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్రెడ్డి,ఎమ్మెల్సీ పోచం పల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరవు తారని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 18వార్డుల ఇన్ చార్జిలు, కన్వీనర్లు, కో కన్వీనర్లు, ముఖ్య నాయకులు, మహిళలు, నాయకులు, పార్టీ శ్రేణులు, ఆశావా హులు హాజరు కావాలని కోరారు.